ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - తగరపువలస : శనివారం సింగివలస గ్రామం లో లక్ష్మి విజయ మెడికేర్ హాస్పిటల్ వద్ద, జిల్లా అందత్వ నివారణ సంస్థ విశాఖపట్నం వారి సౌజన్యంతో శ్రీమతి గంటా శారదమ్మ హెల్పింగ్ హాండ్స్ మరియు వెంపాడ వెల్ఫేర్ సొసైటీ వారి సహకారంతో డా.రామభద్రరాజు, డా.వెంపాడ శ్రీనివాసరెడ్డి కార్యక్రమంను ప్రారంభించార. ఈ శిబిరంలో 105 మంది కంటి రోగులను పరీక్షలు చేయగా 39మందికి కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు.స్వల్ప కంటి సమస్యలు ఉన్న 7గురుని ప్రత్యేకంగా స్పెషలిస్టులు (ప్రముఖ డాక్టర్లు) చే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు ఈ శిబిరం నుండి రెఫెర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంపాడ వెల్ఫేర్ సొసైటి సేవకులు, శంకర్ ఫౌండేషన్ డాక్టర్ శ్రీనిజా, ఆప్తలమిక్ ఆఫీసర్ గంగాధర్, శంకర్ ఫౌండేషన్ క్యాంపు కో ఆడినేటర్ వై. రాజు, నర్సింగ్ స్టాఫ్ విజయకుమార్, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం : సీపీఐ

విశాలాంధ్ర - విశాఖ : నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలను అదుపు చెయ్యాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఉత్తర నియోజకవర్గం నాయకుల ఆధ్వర్యంలో కంచరపాలెం (మెట్టు) ముత్యాలమ్మ గుడి వద్ద శనివారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ ఉత్తర నియోజక వర్గ కార్యదర్శి పాత్రపల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తె పేద ప్రజలకు అందుబాటులో ఉంటామని చెప్పిన కూటమి ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో విఫలమైందని అన్నారు. నిత్యావసరం వస్తువుల ధరలు తగ్గించకుండా ప్రజల ప్రాణాలుకు హాని చేసే మద్యం ధరలు తగ్గిస్తామని చెబుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం నిత్యావసరాల ధరలను నియంత్రించే వరకూ సీపీఐ తరువున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ సహాయ కార్యదర్శి నెయ్యల నాగభూషణరావు, కంచరపాలెం శాఖ కార్యదర్శి వి.నల్లయ్య, శాఖ సభ్యులు వి.అప్పన్న, ఏ.ఆదినారాయణ, కంచరపాలెం మార్కెట్ శాఖ అధ్యక్షులు నూకమ్మ, ధనలక్ష్మి, యశోద, శారద, పద్మ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి : నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించక పోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు హెచ్చరించారు. జీవిఎంసీ 94వ వార్డు వేపగుంట కూడలిలో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. కూడలిలో ర్యాలీ నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ధరలు తగ్గిస్తామన్న హామీతో అదికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇపుడు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాపట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. గ్రామాలలో సభలు చేపడుతున్న ప్రభుత్వం ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మద్యం షాపులపై ఉన్న ఆలోచన ప్రజల కష్టనష్టాలపై లేకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకురాలు అన్నపూర్ణ, నాయకులు రమణ, అరుణ, అనురాధ, రజని, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పీఎం పాలెం : మధురవాడ ఏరియా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మధురవాడ కాయగూరల బజార్ మధురవాడ ఏరియా షాపులు వద్ద కరపత్రాలు పంచడం జరిగింది. నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి సామాన్య మధ్య తరగతి ప్రజలు ఇవాళ ఇసుక లేక కార్మికులకు కూలి లేక ఇబ్బంది పడుతున్నారు ఈ ఇబ్బందుల్లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వేసిన నిత్యవసర వస్తువులు భారాలను వెంటనే తగ్గించాలని సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ మధురవాడ ఏరియా కార్యదర్శి వి.సత్యనారాయణ జిల్లా సమితి సభ్యురాలు ఎం ఏ.బే గం ముతా కార్మికుల మేస్త్రి బంగారయ్య మహేష్ రమణ షేక్ మెషిన్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ : అడ్డూఅదుపూ లేకుండా పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని సిపిఐ విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం మన్మధరావు, జి ఎస్ జె అచ్యుత రావు డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో పూర్ణా మార్కెట్ ఏరియా దుర్గాలమ్మ గుడి దరి అల్లూరి విగ్రహం వద్ద శనివారం నిరసన నిర్వహించి దుకాణాల వ్యాపారులు, ప్రజలకు పెరిగిన ధరలపై కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే నిత్యావసర వస్తువులు, కూరగాయలు, వంటనూనె, పప్పులు మొదలైన అపరాల ధరలు విపరీతంగా పెరిగి ఆర్థిక భారాలతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు జీవనం సాగించలేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ధరలను అదుపులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఉచిత ఇసుక ఇస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుక అందుబాటులో లేకుండా చేశారని, దీనివల్ల భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక పెరిగిన ధరలకు నిత్యావసరాలు కొనుగోలు చేయలేక అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి చేస్తుందని నమ్మి కూటమి ప్రభుత్వానికి ప్రజలు అధికారం ఇచ్చిన విషయం దృష్టిలో పెట్టుకొని, ఇసుక అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సీహెచ్ కాసుబాబు, ముఠా మేస్త్రీలు బి సాంబయ్య, బి చిట్టిబాబు, ఎ పైడిరాజు, బర్ల బంగారు నాయుడు, సిహెచ్ శ్రీనివాస్, ఎన్ అప్పలస్వామినాయుడు, ఎస్ అచ్చంనాయుడు పాల్గొన్నారు.

విశాఖ : భారీగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆరిలోవ ఆపరేషన్ కాలనీ పాండురంగపురం, దుర్గా బజార్ ప్రాంతాల్లో సీపీఐ తూర్పు నియోజకవర్గం నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, పెరిగే ధరలకు హద్దే లేదా?, ఏలే వాడికి బుద్ధే లేదా? అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం కార్యదర్శి షేక్ రెహమాన్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే ప్రజల సంక్షేమం కోసం పాటుపడతామని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసరాల ధరలను అదుపు చేయడంలో విఫలమైందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యురాలు దేవుడమ్మ ఆరిలోవ ఏరియా సహాయ కార్యదర్శి పీహెచ్ కాసుబాబు, ప్రజానాట్యమండలి బి.చిరంజీవి, ఏ.రవి, పి.పుష్ప, ఏఐవైఎఫ్ సందీప్, బి.రాజు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు బాదుడు ఆపండి : సీపీఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు

విశాలాంధ్ర - విశాఖ : విద్యుత్ ఛార్జీలు పెంచి, ట్రూఅప్ ఛార్జీల భారం మోపి, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి ప్రజలపై భారాలు మోపవద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ. 50 వేల కోట్ల భారాలు మోపిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు తలొగ్గి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చెయ్యడం ద్వారా 17 వేల కోట్లు అదనంగా భారం వెయ్యడానికి సిద్ధపడిందని విమర్శించారు. ట్రూఅప్ ఛార్జీలు, ఇంధన ఛార్జీలు పెంచితే ప్రజలు ఇబ్బందులు పడతారని అన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని కోరారు. అలాకాని పక్షంలో మరో విద్యుత్ ఉద్యమం తప్పదని తెలిపారు.

ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మంత్రి లోకేష్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : నగరంలోని నెహ్రూ బజార్ మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలను రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ బాలల గదిని సందర్శించిన లోకేష్ కొద్దిసేపు వారితో సరదాగా గడిపారు. ఎబిసిడి లు, రైమ్స్ వచ్చా అని అడగ్గా... వారు ఆడుతూ పాడుతూ సమాధానాలు ఇచ్చారు. గుడ్లు, పౌష్టికాహారం సరఫరాపై టీచర్లను ఆరాతీశారు. విద్యార్థులకు చాక్లెట్లు పంచి, వారితో కలిసి లోకేష్ ఫోటో దిగారు.

గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ : అంతకుముందు నెహ్రూ బజార్ ప్రాంతీయ గ్రంథాలయాన్ని ంంత్రి లోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 8 గంటలకు తెరవాల్సిన లైబ్రరీ... 9.45 గంటలకు కూడా మూసివేసి ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల బలోపేతానికి మంత్రి లోకేష్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పబ్లిక్ లైబ్రరీల పర్యవేక్షణకు ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలని నిర్ణయించారు. విద్యార్థులు, నిరుద్యోగులు కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి దేశంలోనే బెస్ట్ మోడల్‌ను అధ్యయనం చేసి రాష్ట్రంలో పబ్లిక్ లైబ్రరీల వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు.

వరద బాధితులకు అప్సా సాయం

విశాలాంధ్ర - గాజువాక : ఇటీవల విజయవాడ వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర వ్యాప్తంగా మన రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల సంఘం (అప్సా) మిత్రులందరూ సహృదయం తో స్పందించి వారివారి కృషి మేరకు ఏక మొత్తంగా వసూలైన రూ.64,02,854 /-(అరవై నాలుగు లక్షల రెండు వేల ఎనిమిది వందల యాభై నాలుగు రూపాయలు)లను విజయవాడ టీడీపీ పార్టీ ప్రధాన కార్యాలయంలో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు సహకారంతో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి చెక్కు రూపంలో మన అప్సా నాయకులు చేతులు మీదుగా అందజేయడమైనది. ఈ కార్యక్రమం లో అప్సా రాష్ట్ర అధ్యక్షుడు వి సుబ్రహ్మణ్య రాజు, సెక్రటరీ టి.సింహాచలం, గౌ అధ్యక్షులు యమ్ జనార్దన్, చైర్మన్ కె.చంద్రశేఖర్, రవీంద్రబాబు, వి.సుందరం, ఫైనాన్సియల్ సెక్రటరీ పి.భాస్కరరావు, గణపతిరావు, అప్పలనాయుడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి విద్యార్థులే కీలకం

మహాలక్ష్మి కల్చర్ అసోసియేషన్ అధినేత ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్

విశాలాంధ్ర - అనందపురం : ప్రతి విద్యార్థి, విద్యార్థి దశ నుంచే బాగా నేర్చుకొని అత్యున్నత స్థానాలకు ఎదిగి దేశ ప్రతిష్టను నలుమూలల వ్యాపింప చేసే దిశగా తయారవగల సత్తా విద్యార్థులకే ఉందని, రానున్న భవిష్యత్తు కాలంలో ఎదుర్కొంటున్న పోటీ పరీక్షలకు చదువే ముఖ్యమని బోస్ తెలిపారు. శనివారం మండలంలో గిడిజాల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాలక్ష్మి కల్చర్ అసోసియేషన్ అధినేత ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో 7, 8, 9, 10, తరగతి విద్యార్థులకు నైపుణ్యత శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకొని దేశ అభివృద్ధికి విద్యార్థులు అందరూ ఉపయోగపడాలని, అలాగే పాఠశాలలో పదో తరగతిలో 585 మార్కులు దాటిన విద్యార్థులకు వారు చదువుకున్నంత వరకు పూర్తి బాధ్యత వహిస్తానని ఈ సందర్భంగా తెలిపారు పాఠశాలలో నిర్వహించిన పరీక్షల్లో అత్యుత్తమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సకాలు అందించారు. ఇందులో భాగంగా మొదటి బహుమతి హనీ, రెండో బహుమతి కౌశిక్, దీక్షిత చైతన్య, మూడో బహుమతి మహేష్ బాబు మిగతా విద్యార్థులు కూడా బహుమతులు గెలుచుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ఎస్ఎన్ పాత్రుడు, కోరాడ వైకుంఠ రావు, వెంకట్రావు, ఈశ్వరరావు, మాజీ ఎంపిటిసి ఎర్ర రాము, భగవాన్, ఫణీంద్ర, శ్యామ్, వెంకటేశ్వర్లు శిరీష్, రౌతు శ్రీను, తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు ఉత్తరాంధ్రల వినతుల వెల్లువ

అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ వినతులను స్వీకరించిన మంత్రి లోకేష్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నగరంలో పర్యటించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కు ఉత్తరాంధ్రల నుంచి వినతులు వెల్లువెత్తాయి. తన రెండో రోజు విశాఖ పర్యటనలో భాగంగా ముందుగా శనివారం ఉదయం జిల్లా పార్టీ కార్యాలయంలో 45వ ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై స్వయంగా మంత్రిని కలిసి విన్నవించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి నారా లోకేష్ వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఎలాంటి ఆధారం లేని తమకు టిడ్కో ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని విజయనగరం జిల్లా బొద్దూరుకు చెందిన వావిలపల్లి హేమలత కోరారు. ఏపీ టూరిజం కార్పోరేషన్ లో తనకు ఉద్యోగం కల్పించాలని బొద్దూరుకు చెందిన వావిలపల్లి వేణుగోపాలరావు విజ్ఞప్తి చేశారు. 1998 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని డీఎస్సీ 1998 టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ బోర్డు ఏర్పాటుచేసి నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలని విశాఖకు చెందిన దేవగుప్త రమేష్ కోరారు. మీ-సేవ సీఎస్ సీ సెంటర్ లాగిన్ ఐడీని పునరుద్ధరించాలని గొల్లలపాలెంకు చెందిన కే.రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూమి విక్రయించి తమను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకుని, న్యాయం చేయాలని విశాఖకు చెందిన ఆర్.లక్ష్మి కోరారు. దివ్యాంగురాలైన తన కుమార్తెకు గత ప్రభుత్వం పెన్షన్ నిలిపివేసిందని, తిరిగి పునరుద్ధరించాలని విశాఖకు చెందిన వుక్కర్ల అప్పలరాజు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

నిత్యాన్న ప్రసాదానికి రూ.3 లక్షలు విరాళం

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి నిత్యాన్న ప్రసాద పథకానికి రూ. 3,00,348/- లు విరాళం భక్తులు అందించారు. విరాళం అందజేసిన వారు గాజువాక, పెద గంట్యాడ, శ్రీనివాసనగర్ కు చెందిన చిన అప్పలనాయుడు, సూర్యకళ దంపతులు రూ. 1,00,116/-, కూర్మన్నపాలెంకు చెందిన సింహాద్రి బాబు, విజయలక్ష్మీ దంపతులు రూ.1,00,116/-, బెంగుళూరుకు చెందిన కృష్ణ కతరపు కోమల దంపతులు రూ.1,00,116/- లు ఈఓ త్రినాధరావు, ఈఈ శ్రీనివాసరాజు, పర్య వేక్షణాధికారి విక్రమ్ లకు విరాళంగా అందజేశారు. వీటికి స్వామివారి ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం , తీర్థ ప్రసాదాలు ఈఓ కల్పించారు.

ఈస్ట్ ఏసీపీ ఆఫీసును సందర్శించిన సీపీ

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్ : నగరంలో లా అండ్ ఆర్డర్ అదుపులో ఉంచుతూ నగరం మొత్తం ప్రశాంతముగా ఉండేలా చేపడుతున్న చర్యలలో భాగంగా ఇప్పటికే పలు క్రైమ్, లాఅండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లు, ట్రాఫిక్ ఏ.సి.పి కార్యాలయాలను సందర్శించిన నగర పోలీసు కమీషనర్ శంఖబ్రత బాగ్చి, గత రాత్రి ఈస్ట్ ఏ.సి.పి ఆఫీసును సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈస్ట్ సబ్ డివిజన్ అధికారులు, సిబ్బంది యొక్క విధులను సమీక్షించి, ఈస్ట్ సబ్ డివిజన్ పరిధిలో గల సమస్యలు, కేసుల రికార్డులు అన్నీ సక్రమముగా ఉన్నదీ, లేనిదీ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీ చేశారు.

ఐదు పంచాయతీలలో పల్లె పండగకు హాజరైన ఎమ్మెల్యే గంటా

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలంలో శనివారం పల్లె పండగ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా సుమారు కోటి ముప్పై ఐదు లక్షల వ్యయంతో రేవిడి, వెంకటాపురం, కోరాడ, బాపిరాజు తాళ్లవలస, అయినాడ గ్రామపంచాయతీల్లో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకు స్థాపన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిగా సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేపట్టడం కూటమి ప్రభుత్వం తీసుకున్న అత్యంత కీలకమైన నిర్ణయం అని దీన్ని ప్రతి గ్రామ పంచాయతీలో పెద్ద పండగల నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానిక ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, సిబ్బంది, కూటమి పార్టీల శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

ముడసర్లోవలో పాత స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి

జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ శనివారం 2వ జోన్ లో ముడసర్లోవ ప్రాంతంలో గల హెచ్.పి.సి.ఎల్ యాజమాన్యం ఖాళీ చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనాన్ని ప్రధాన ఇంజినీరు శివప్రసాద రాజుతో కలిసి పరిశీలించారు. ఆ భవనం లో అన్ని విభాగాలలో వ్యర్థాలు తోపాటు పాడుబడిన భవనం వలే అపరిశుభ్రంగా కనిపిస్తుందని, అలాగే భవనం విస్తీర్ణం, ఖాళీ స్థల విస్తీర్ణం తోపాటు భవన నిర్మాణాలు మొదలైన వివరాతో కూడిన నివేదికను సమర్పించాలని, స్కిల్ డెవలప్మెంట్ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా రాత్రిపూట కూడా సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ పి.సింహాచలంను కమీషనరు ఆదేశించారు. హెచ్.పి.సి.ఎల్ యాజమాన్యం ఖాళీ చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పూర్తిగా మరామ్మత్తులకు గురైనదని, సక్రమ పద్దతిలో జివిఎంసికి అందించనందున వివరణ కోరుతూ హెచ్.పి.సి.ఎల్ యాజమాన్యానికి లేఖను పంపాలని జోనల్ కమీషనరుకు ఆదేశించారు. ఆ భవనాన్ని తిరిగి వినియోగానికి అనుకూలంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీరు శాంసన్ రాజును కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడిహెచ్ దామోదరరావు, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

విశాలాంధ్ర - మల్కాపురం : వివిధ రకాల విటమిన్స్ పుష్కలంగా ఉండే కరివేపాకు, మునగ ఆకు పౌడర్ తప్పని సరిగా గర్భిణీస్త్రీలు, బాలింతలు వాడాలని అర్బన్ మండల అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి తెలిపారు. జిల్లాప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశం సారం గర్భిణీ బాలలకు ప్రతి మూడో శుక్రవారం పోషకాహారంపై పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న పరిధిలో గల అంగన్వాడి సెంటర్ నందు అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సూపర్వైజర్ వరలక్ష్మి గర్భిణీ బాలింతల కు విటమిన్స్ పుష్కలంగా దొరికే మునగ ఆకు, కరివేపాకు పౌడర్ పై వారికి అవగాహన కల్పించడం జరిగినది. తప్పనిసరిగా మునగ కరివే పాకు చెట్లను తమ తమ ఇంటి ముందు ఖాళీ ప్రదేశంలో చెట్టును.నాటుకోని వాటిని సంరక్షించు కోవాలని సూపర్వైజర్ తెలియజేశారు. ఈ కార్య 'క్రమంలో గర్భిణీ బాలింతల తోపాటు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ నిర్లక్ష్యంతోనే పుట్టిన బిడ్డ మృతి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : గాజువాక నియోజకవర్గం పరిధి అగనంపూడి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో పుట్టుకతోనే మగ శిశువు మృతి హాస్పటల్ వద్ద ఆందోళన దిగిన బంధువులు, శిశువు తల్లిదండ్రులు తండ్రి నాగబిల్లి రాజు, తల్లి సుచిత్ర 18 వ తేదీన అగనంపూడి ఏరియా హాస్పిటల్‌లో ప్రసవం కోసం జాయిన్ అయ్యారు. డాక్టర్ నిర్లక్ష్యం తోనే తమ బిడ్డ చనిపోయాడని తల్లిదండ్రులు ఆరోపణలు చేశారు.డాక్టర్ లేకుండా సిబ్బంది ప్రశం చేశారని తల్లిదండ్రులు ఆరోపితున్నారు. అగనంపూడి ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ జరిగిన సంఘటనపై స్పందించి సిబ్బంది పని తీరిపై విచారణకు ఆదేశించడంతో ఆందోళనకారులు శాంతించారు.

విద్యుత్ చార్జీలు పెంపు ప్రతిపాదనపై సిపిఎం ఆందోళన

విశాలాంధ్ర - పెందుర్తి : ట్రూ అప్ చార్జీలు పేరుతో ప్రజలపై మోయలేని భారాన్ని మోపడం దారుణమని సిపిఎం నాయకులు విమర్శించారు. ధరలు పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం గోపాలపట్నం జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్ఆర్ వెంకటాపురం ఏపీ ట్రాన్స్కో కార్యాలయం ముందు ఆంధోళన చేపట్టారు. ఈ ధర్నా నుద్దేశించి గోపాలపట్నం జోన్ కార్యదర్శి కామ్రేడ్ బి. వెంకటరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు టీడీపీ కూటమి ప్రభుత్వం,అధికారం ఇస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని వాగ్దానం చేసి, ఇప్పుడు స్మార్క్ మీటర్లు, ఇందన సర్దుబాటు చార్జీల పేరుతో 17 వేల 137 కోట్ల రూపాయలు భారం ప్రజల మీద వేయడానికి సన్నాహాలు చేయడం మాట తప్పడమేనని విమర్శించారు. ఈ ప్రతిపాదనలను వెంటనే విరమించుకోవాలని, బి.వెంకటరావు డిమాండ్ చేసారు. సిపిఎం సీనియర్ నాయకులు పెతకం శెట్టి వెంకటరెడ్డి మాట్లాడుతూ, మంచి ప్రభుత్వమని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వానికి విద్యుత్ చార్జీలు పెంచితే ప్రజాగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపాలపట్నం జోన్ నాయకులు ముద్దార వరప్రసాదరావు, అనసూయ, ఏ.ముకుందరావు పాల్గొన్నారు.

పర్యాటకంతో విద్యార్థులకు విజ్ఞానం... వినోదం

ఎడ్యుకేషనల్ టూరిజం బస్సులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : పర్యాటక రంగాన్ని అన్ని వర్గాల వారికీ చేరువ చేయాలనే సంకల్పంతో వాటి విశిష్టతలను, విశేషాలను విద్యార్థులకు తెలియ జేయాలనే ఉద్దేశంతో మూడు సెక్టార్లలో ఎడ్యుకేషనల్ టూరిజాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని తద్వారా విద్యార్థులకు వినోదం, విజ్ఞానం లభిస్తాయని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. విద్యా పర్యాటకం ద్వారా విద్యార్థులకు చారిత్రక ప్రదేశాల విశేషాలు, విశిష్టతలు తెలుస్తాయని అన్నారు. ఎడ్యుకేషనల్ టూరిజంలో భాగంగా ప్రవేశ పెట్టిన నూతన విధానానికి జిల్లా కలెక్టర్ శుక్రవారం శ్రీకారం చుట్టారు. గాయత్రీ విద్యాపరిషత్, అగనంపూడి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో స్థానిక కలెక్టరేట్ నుంచి బయలుదేరిన విద్యా పర్యాటక ఐటెనరరీ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. పర్యాటక, విద్యా, ఫారెస్ట్, మత్స్యశాఖ అధికారులతో కలిసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్యుకేషనల్ టూరిజంలో భాగంగా విద్యార్థుల సౌలభ్యం నిమిత్తం జిల్లాలోని వివిధ పర్యాటక కేంద్రాలను అనుసంధానం చేశామని, వాటిల్లో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే వారికి ఉచితంగా, ప్రయివేటు విద్యా సంస్థల వారికి రూ.10 కనీస రుసంతో ప్రవేశాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. జీవ వైవిధ్య పర్యటనలో భాగంగా పర్యావరణంలోని జీవరాశుల అధ్యయనాన్ని చేసే అవకాశం లభిస్తుందన్నారు. ఇందిరా గాంధీ జులాజీకర్ పార్క్, కావులుప్పాడ సమీపంలోని బయోడైవర్సిటీ పార్కును సందర్శించవచ్చని, కంబాలకొండ అభయారణ్యంలో కొన్ని ట్రెక్కింగ్ అనుభవాలను కూడా విద్యార్థులు సొంతం చేసుకోవచ్చని సూచించారు. తీర పర్యావరణ వ్యవస్థ యాత్రలో భాగంగా ఏయూలోని జీవశాస్త్ర ప్రయోగశాలని విద్యార్థులు సందర్శించవచ్చని, మడ అడవుల పరిశోధన కేంద్రం ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా మ్యూజియం చూసే అవకాశం కలుగుతుందని చెప్పారు. ఈ యాత్ర ద్వారా పర్యావరణ పరిక్షణకు ఆయా జీవులు ఏ విధంగా దోహదపడతాయో, ప్రకృతిని ఎలా కాపాడుకోవాలనే అంశాలపై విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా తీర ప్రాంత పరిశోధనలకు సంబంధించి మెరైన్ లైవ్ వాక్ కూడా అనుసంధానం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల విద్యార్థులు కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారిణి జ్ఞానవేణి, డీఈవో చంద్రకళ, మారిటైం బోర్డు అధికారి సుబ్బిరెడ్డి, ఫారెస్ట్, మత్స్య శాఖల అధికారులు, టూరిజం కౌన్సిల్ సభ్యులు, విద్యార్థులు, టూరిజం శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రాంతీయ కంటి, ఈ.ఎన్.టి. ఆసుపత్రులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం : ఆసుపత్రుల్లో వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలని, రోగులకు మెరుగైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వైద్యాధికారులను ఆదేశించారు. శని వారం సాయంత్రం ఆయన నగరంలోని ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి, ఈ.ఎన్.టి. ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ముందుగా ప్రభుత్వ కంటి ఆసుపత్రిని సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. వార్డుల్లో పర్యటించి రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం ఈ.ఎన్. టి. ఆసుపత్రిని సందర్శించిన ఆయన అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వివిధ విభాగాల వైద్యాధికారులతో వైద్య సేవలు, అభివృద్ధి చర్యలపై మాట్లాడారు.ఈ పర్యటనలో ఆయన వెంట డి.ఎం. అండ్ హెచ్. ఓ. జగదీశ్వర రావు, ఆయా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యాధికారులు తదితరులు ఉన్నారు.

ఐఎల్ఏసీసీతో వీపీవీవీ టెక్నో కన్‌స్ట్రక్షన్ ల్యాండ్‌మార్క్ ఒప్పందం

విశాలాంధ్ర/ విశాఖపట్నం: ఇండో లాటిన్ అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐఎల్ఏసీసీ), వీపీవీవీ టెక్నో కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌లు 2047 నాటికి వికసిత్ భారత్‌గా మారాలనే భారతదేశ విజన్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు ల్యాండ్‌మార్క్ ఒప్పందంపై సంతకం చేశాయి. ఇది భారత రాజ్యాంగ క్లబ్‌లో ఒక మైలురాయి ఒప్పందం. 10 బిలియన్ డాలర్ల విలువైన ఈ ఒప్పందం, పారిశ్రామిక సహా భారతదేశంలో పెద్ద ఎత్తున పెట్టుబడులపై దృష్టి పెడుతుంది. కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, సెమీకండక్టర్ మిషన్, నేషనల్ లాజిస్టిక్స్ పాలసీ, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్స్ (పీఎల్ఐ) స్కీమ్, మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఫ్రమ్ ఇండియా, అనేక ఇతర కార్యక్రమాలు రక్షణ, అవస్థాపన అభివృద్ధి వైపు దృష్టి సారించాయి. హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖకు చెందిన మిస్టర్ టోఖాన్ సాహు, భారత్‌లోని సీషెల్స్ హైకమిషనర్ లలాటియానా అకౌచె, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో హైకమిషనర్ జకారియా ట్రౌర్‌తో సహా ప్రపంచ ప్రముఖులతో కలిసి ఒప్పందంపై సంతకాలు చేశారు.

నిర్వాసితుల సమస్యలపై నారా లోకేష్‌కు కార్పొరేటర్ దంపతులు వినతి

విశాలాంధ్ర - పెదగంట్యాడ : తన వ్యక్తిగత పని మీద నగరానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ మరియు విద్య శాఖామాత్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారిని 75వ వార్డు కార్పొరేటర్ దంపతులు శ్రీ శ్రీమతి పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ జరగకుండా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని అలాగే ఇంకా కొలిక్కి రాని నిరుద్యోగ నిర్వాసిత కుటుంబాలకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భములో మంత్రి గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నంతవరకు ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ జరిగే అవకాశం లేదని దానిపై కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం మన ప్రియతమ నాయకులు ,ముఖ్యమంత్రివర్యులు వ్యక్తిగతంగా కలుస్తూనే పార్లమెంట్ సభ్యులకు దిశా నిర్దేశం చేస్తున్నారు అని భరోసా ఇచ్చారు. వారి హామీ మేరకు విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు, ఉక్కు నిర్వాసిత నాయకులు పులి వెంకట రమణారెడ్డి రెడ్డి గారు ఆయనకు కృతజ్ఞతలు తెలియ చేసారు.

'సన్' లో ప్రపంచ చెఫ్ దినోత్సవం

విశాలాంధ్ర - విశాఖపట్నం : చదువుతోపాటు సృజనాత్మక అంశాలలో విద్యార్థులు పోటీలు పడడం ఆనందకరమని రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ అధ్యక్షులు ధర్మేందర్, యూత్ సర్వీసెస్ డైరెక్టర్లు ఆశా జాస్తి, కరుణ, పైడా విద్య సంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచ చెఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ యూత్ సర్వీసెస్, సన్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలు చెందిన 8వ తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థులకు 'స్వచ్ఛమైన ఆహారం సంతోషకర సందర్భం' అంశంపై వినూత్నంగా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇళ్లల్లో తమకు నచ్చే విధంగా చేసిన వంటలను కళాత్మకంగా ఇక్కడ ప్రదర్శించే తీరు బావుందన్నారు. విద్యార్థి స్థాయి నుంచే వివిధ అంశాల్లోని విద్యార్థులు ముందుకు రావడం ఆనందకరమన్నారు. ప్రపంచ చెఫ్ దినోత్సవాన్ని నేటి తరానికి తెలియజేయడం ముఖ్యమైన అంశం అన్నారు. సుమారు 125 మంది ఇందులో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ కపుల్స్ సెక్రటరీ శ్రావణి, యూత్ సర్వీసెస్ డైరెక్టర్ కరుణ, సభ్యులు జయ, జ్యోతి, డాలి, రాధిక, రజని, సహిదా, శ్రీనివాసరావు, శద్, వివిధ పాఠశాలలు చెందిన విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మి పైడితల్లమ్మ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం వేమలవలస గ్రామంలో శ్రీ దుర్గా దేవి ఆలయం వద్ద శనివారం శ్రీ లక్ష్మీ పైడితల్లమ్మ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో సుమారు 6000 మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే గుడి వద్ద వినూత్నంగా ఏర్పాటుచేసిన మంచుతో చేసిన ఐదు అడుగులు ఐస్ శివలింగం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో భీమిలి టిడిపి ఇంచార్జ్ కోరాడ రాజుబాబు, ఆటో స్టాండ్ యూనియన్ ప్రెసిడెంట్ పతివాడ నర్సింగరావు, నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, యూనియన్ లీడర్లు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

యాత కులానికి ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి

విశాలాంధ్ర - అనందపురం : ఉత్తరాంధ్రలో బీసీ కులాల్లో అత్యంత సామాజికంగా అన్ని విధాలుగా వెనకబడి ఉన్న యాతకులాన్ని అభివృద్ధి చేయాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను శుక్రవారం పార్టీ ఆఫీసులో కలిసి వినతి పత్రం అందజేసిన రాష్ట్ర యాత కమ్యూనిటీ ప్రెసిడెంట్ అంగటి రాము ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ యాత కులస్తులు గ్రామీణ ప్రాంతాల్లో కులస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు ఎటువంటి అనర్థాలు జరగకుండా ఎస్సీ ఎస్టీలకు అట్రాసిటీ యాక్ట్ అమలు చేశారు, అదేవిధంగా యాత కులానికి బీసీ అట్రాసిటీ యాక్ట్ ను తీసుకురావాలని కోరడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

పంచాయతీల అభివృద్ధికే 'పల్లె పండగ'

విశాలాంధ్ర - పరవాడ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసమే ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం ముత్యాలమ్మ పాలెం, నాయుడుపాలెం, తిక్కవానిపాలెం, వాడ చీపురుపల్లి, రావాడ, కలపాక, ఇ.భోనంగి పంచాయతీ గ్రామాల్లో పర్యటించి సీసీ రోడ్లు, కాలువలు, వాటర్ ట్యాంకుల నిర్మాణానికి పంచకర్ల శంకుస్థాపన చేశారు. అలాగే గొర్లివానిపాలెం పరిధి పోర్టుకో లే అవుట్ లోని చిల్డ్రన్ పార్కును ప్రారంభించారు. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెర వేరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పైలా జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు, తహశీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో శ్యాంసుందర్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి టొయోటా గ్లాంజా 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్

విశాలాంధ్ర - విశాఖపట్నం : పండుగ స్ఫూర్తిని మరింత పెంచుతూ, టొయోటా కిర్లోస్కర్ మోటార్ ఈ రోజు టొయోటా గ్లాంజా యొక్క 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ని పరిచయం చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ మాట్లాడుతూ, "కస్టమర్లు ఇప్పుడు ప్రత్యేకమైన డీలర్-ఫిట్టెడ్ టొయోటా జెన్యూన్ యాక్సెసరీ (టిజిఎ) ప్యాకేజీలను ఆస్వాదించ వచ్చునన్నారు. అధునాతన సాంకేతికత, సొగసైన డిజైన్ మ అధిక ఇంధన సామర్థ్యం కలిగిన పరిమిత-ఎడిషన్ టొయోటా గ్లాన్జా రూ.20,567 విలువైన 13 ప్రత్యేకమైన టిజిఎ ప్యాకేజీతో వస్తుందన్నారు. వాహనంలో ప్రీమియం క్రోమ్ మరియు బ్లాక్ బాడీ సైడ్ మౌల్డింగ్, బ్యాక్ డోర్ గార్నిష్ క్రోమ్ మరియు ఓఆర్విఎం గార్నిష్ క్రోమ్ వంటి ప్రత్యేకమైన అంశాలు ఉన్నాయన్నారు.

ఘనంగా అన్న సమారాధన

విశాలాంధ్ర - మల్కాపురం : శరన్నవరాత్రి ముగింపు ఉత్సవాల్లో భాగంగా స్థానిక 59 వ వార్డు ములక్కాడ ప్రాంతంలో అన్న సామ్రాధన కార్యక్రమాన్ని నిర్వహించారు శనివారం స్థానిక గ్రామస్తులు భవానీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పర్తి చేసినట్లు తెలిపారు.

విద్యుత్ చార్జీలపై సీపీఎం ఆందోళన

విశాలాంధ్ర - కొమ్మది : విద్యుత్ చార్జీలు పెంచబోమని ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సిపిఎం మధురవాడ జోన్ కమిటీ డిమాండ్ చేసింది. ట్రూ అప్ చార్జీల రూపంలో ప్రజలపై భారాలు వేయడానికి ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఏపిఈపీడీసి ఎల్ జోన్ 3 కార్యాలయం మధురవాడ యెదుట సిపిఎం జోన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్ల కార్డులు ప్రదర్శించి, విద్యుత్ భారాలు వేసే ప్రతి పాదనలకు వ్యతిరేకంగా పెద్దయెత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ కార్యదర్శి డి అప్పలరాజు మాట్లాడుతూ ఇప్పటికే అనేక రూపాల్లో పెరిగిన కరెంటు చార్జీలతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తెలుగు దేశం,జనసేనా, బీజేపీ కూటమిని గెలిపిస్తే కరెంటు చార్జీలు పెంచ బోమని స్పష్టంగా చంద్రబాబు నాయుడు గారు హామి ఇచ్చారనీ తెలియజేశారు.ఇప్పుడు ట్రూ అప్ చార్జీలు 8,114 కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేయడానికి డిస్కంలు ఏపిఈఆర్‌సీకి ప్రతి పాదనలు పంపినా, ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోంది అని తెలియ చేసారు.విపరీతంగా పెంచుతున్న విద్యుత్ చార్జీల వలన చిన్నతరహా పరిశ్రమలలో పనిచేసే కార్మికులు,వృత్తి దారులు ఉపాది కోల్పోతున్నారని తెలియ జేశారు. పేద,మధ్యతరగతి ప్రజలు విద్యుత్ భారాలతో ఆవేదన చెందుతున్నారని అన్నారు.కూటమి పార్టీలను గెలిపిస్తే, ప్రజలకు కరెంటు చార్జీలు పెంచడమంటూ జరగదని ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలనీ డిమాండ్ చేశారు.అలా కాదని ఇచ్చిన మాట తప్పితే ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తారని హెచ్చరించారు.ధర్నా అనంతరం ఇ ఇ పి శ్రీనివాసరావు కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.రాజ్ కుమార్, కే నాగరాజు,ఎస్ పైడితల్లి, ఏ గురుమూర్తి రెడ్డి, సీహెచ్ శేష బాబు,డి కొండమ్మ,బి భారతి, పుష్ప, కే పద్మ.ఆర్ జగదీష్,టీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ డెయిరీలో జరిగిన అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

రాష్ట్రమంత్రి నారాలోకేష్‌కి జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఫిర్యాదు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : విశాఖ డెయిరీ లో జరిగిన అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఫిర్యాదు చేశారు. నగరానికి పర్యటనకు వచ్చిన మంత్రి లోకేష్ ను శనివారం మూర్తి యాదవ్ కలిసి ఫిర్యాదును అందజేసి, విశాఖ డెయిరీ లో జరిగిన అక్రమాల గురించి వివరించారు. రెండు వేల కోట్ల టర్నవర్‌తో ఉన్న విశాఖ డెయిరీ నేడు నష్టాలలో ఉందని, అప్పులు తీసుకునే పరిస్థితికి చేరుకుందని తెలియజేశారు. ఆదారి రాజకీయంగా చేసే ప్రతి పనికి విశాఖ డెయిరీ నుంచి కోట్ల రూపాయలు నిధులు దోచేశారని ఆరోపించారు. విశాఖ లో ఆదారి కుటుంబం చిన్నగదిలి సర్వే నెంబర్ 13,21,26 లొ 7.96 ఎకరాల 500 కోట్లు విలువ చేసిన ప్రభుత్వ భూమిని కబ్జా చేసారన్నారు. చివరికి సిద్ధం సభలకు విశాఖ డెయిరీ మజ్జిగ ప్యాకెట్లు పంచి డెయిరీ సోమ్ము వైసిపి పాలు చేశారని విమర్శించారు. మెరకముడిదాం మండలం గర్భం గ్రామంలో విశాఖ డెయిరీ పేరుతో 50 ఎకరాల భూమిని కొన్నారన్నారు. విశాఖ డెయిరీ ఎంప్లాయిస్ కి ఇల్లు కట్టిస్తామని ఒక్కఒక్కరి దగ్గర నుంచి 86 వేల రూపాయలు వసూలు చేశారని విమర్శించారు. ఉద్యోగులు డబ్బులతో నరవ వద్ద మూడు ఎకరాల భూమిని కొని అందులో 90 సెంట్లు భూమిని ఆదారి కుటుంబ సభ్యులు ఉచితంగా రాయించుకున్నారన్నారు. విశాఖ డెయిరీ ఆస్తులను డైరెక్టర్లకు దారా దత్తం చేశారని ధ్వజమెత్తారు. విశాఖ డెయిరీ సంపదను, పాడి రైతుల కష్టాన్ని దోచుకున్న ఆదారి కుటుంబం పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి అని మూర్తి యాదవ్ ఫిర్యాదు చేశారు.

ముగిసిన మలబార్ 2024 విన్యాసాలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మలబార్ 2024 సముద్ర దశ విన్యాసాలు ఈనెల 18న విశాఖపట్నంలో ముగిసింది. ఆస్ట్రేలియా, అమెరికా, జపాన్, ఇండియా దేశాలు నిర్వహించిన ఈ విన్యాసాలు అనేక సాంకేతిక నైపుణ్యానికి దోహదపడతాయని తెలిపారు. మలబార్ యొక్క ఈ ఎడిషన్, వారి సమగ్ర హెలికాప్టర్లు, సుదూర సముద్ర గస్తీ విమానం జలాంతర్గామితో యుద్ధనౌకల భాగస్వామ్యాన్ని చూసింది. ఉపరితల, ఉప-ఉపరితల మరియు వాయుయుద్ధం యొక్క డొమైన్‌లలో యూనిట్లు సంక్లిష్టమైన అధునాతన వ్యాయామాలలో పాల్గొన్నాయి. ప్రధాన వ్యాయామాలలో ఉపరితల ఆయుధ కాల్పులు, యాంటీ-ఎయిర్ షూట్‌లు, వాయు రక్షణ వ్యాయామాలు, జలాంతర్గామి వ్యతిరేక వార్‌ఫేర్ వ్యాయామాలు, ఓడలో ప్రయాణించే హెలికాప్టర్‌ల విస్తృతమైన కార్య కలాపాలు, ట్యాంకర్ల నుండి ఇంధనం నింపడం మరియు సముద్ర నిషేధ కార్యకలాపాలతో సహా సీమాన్‌షిప్ పరిణామాలు ఉన్నాయి. మలబార్ 2024 సీ ఫేజ్ పెరుగుతున్న సంక్లిష్టమైన సముద్ర భద్రతా సవాళ్లతో ప్రపంచం పట్టుబడుతున్నప్పుడు సముద్రపు డొమైన్‌లో అవగాహన, సహకారం నిశ్చితార్థాన్ని పెంపొందించడంలో పాల్గొనే దేశాల నిబద్ధతకు నిదర్శనంగా పనిచేస్తుంది. సముద్ర దశ ముగింపు ఉత్సవంతో ముగిసింది, ఇది సముద్ర దశ యొక్క కార్యాచరణ అంశాల సమీక్షను కలిగి ఉంది మరియు అనుభవాలు ఉత్తమ అభ్యాసాలను పంచుకోవడం ద్వారా పాల్గొనే అన్ని నౌకాదళాలు పరస్పరం , పరస్పరం మార్పిడి చేసుకోవడానికి వీలు కల్పించింది.

సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో డాక్టర్ జానకి

విశాలాంధ్ర - అనందపురం : మండలంలో గంభీరం పంచాయతీలో ఎంపీడీవో డాక్టర్ జానకి తనిఖీలు నిర్వహించారు. గంభీరం సచివాలయం అధికారుల పనితీరును, సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు, స్కూల్‌కి వెళ్లి పాఠశాల ఉపాధ్యాయులు పనితీరును, ఏ విధంగా విద్యార్థులకు బోధన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అ పాఠశాలలో శానిటేషన్, త్రాగునీరు తనిఖీ చేశారు. దగ్గర్లో ఉన్న చెత్త నుండి సంపద తయారయ్యే కేంద్రాలను సందర్శించారు. పంచాయతీ అధికారులకు దిశ నిర్దేశం చేసి ఎటువంటి సమస్యలు ఉన్న తమ వద్దకు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఈవో ఆర్డి సత్యనారాయణ, కార్యదర్శి చలపతిరావు సచివాలయం సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కేజీబీవి విద్యార్థినిలు ఎంపిక

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం నేల్తేరు గ్రామంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విశాఖ పట్నం ఇందిరాప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్‌ఐ జిల్లా స్థాయి పోటీల్లో నుంచి రాష్ట్ర సాయికి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 19 ద్వితీయ సంవత్సరం అండర్ 19 హ్యాండ్ బాల్, ప్రథమ సంవత్సరం అరుణ అండర్ 19 నెట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరికి గైడ్ టీచరుగా రమాదేవి వ్యవహరించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలను డీఈవో చంద్రకళ, జీసిడిఓ డాక్టర్ కలిసా బేగం,పాఠశాల ఇంచార్జ్ బి నాగమణి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శివాజీ, విద్యార్థులను అభినందించారు.

ఆర్థరైటిస్ అవగాహన, మెరుగైన రేపటి వైపు అడుగులు

విశాలాంధ్ర - విశాఖపట్నం : అక్టోబరు 12న ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం నిర్వహించుకున్న నేపథ్యంలో చాలా సాధారణమైన ప్పటికీ తరచుగా తప్పుగా అర్థం చేసుకోబడే ఆరోగ్య పరిస్థితులలో ఒకటి అయిన ఆర్థరైటిస్ పై ప్రపం చం దృష్టి పడింది. సిద్ధార్థ హాస్పిటల్లో చీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఆదిత్య కృష్ణ ఈ సందర్భంగా ముందస్తుగా రోగ నిర్ధారణ, అవగాహన పెంచుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఆర్థరైటిసన్ను నిర్వహించడంలో అవగాహనతో కూడిన ఎంపికలు, మెరుగైన ఫలితాలు అనేవి ఆర్థరై టిస్తో బాధ పడుతున్న వారి జీవిత నాణ్యతను మెరుగుపరచడంలో అవగాహన ప్రాముఖ్యతను, చురుకైన చర్యలను చాటిచెబుతాయన్నారు. చికిత్స నమూనాలో మార్పు గత దశాబ్ది కాలంలో, ఆర్థరైటిస్ చికిత్స తీరుతెన్నులు మారుతూ వచ్చాయన్నారు. రోగులు ఇప్పుడు తమ లక్షణాలు, జీవనశైలి, నిర్దిష్ట రకమైన ఆర్థరైటిస్కు అనుగుణంగా వ్యక్తిగతీకరించిన చికిత్సను పొందే వీలుందన్నారు. ఈ పురోగతులన్నీ కూడా మెరుగైన ఫలితాలకు దారితీశాయి, దాంతో మరీ ముఖ్యంగా మెరుగైన నాణ్యత కలిగిన జీవనాన్ని గడపడం సాధ్య పడిందన్నారు. వైద్యపరమైన పురోగతులు కీలకమైనప్పటికీ, ఆర్థరైటిస్ నిర్వహణ కూడా వ్యక్తులు ప్రతిరోజూ చేస కునే ఎంపికలపై ఆధారపడి ఉంటుందన్నారు. సాధారణ జీవనశైలి మార్పులు ఆర్థరైటిస్ పురోగతిని నెమ్మ దింపజేస్తాయి, దానితో జీవించగలిగేలా చేస్తాయన్నారు. వీటిలో ప్రతి ఒక్కటి కూడా దాని కంటూ ప్రత్యేక కారణాలు కలిగిఉండి, అవి శరీరంపై ప్రభావం చూపుతాయన్నారు.